క్లుప్తంగా

జాగ్రత్తలు పాటిస్తేనే రోడ్డు ప్రమాదాల నివారణ



మాట్లాడుతున్న గుంతకల్లు ఎంవీఐ రాజాబాబు

వజ్రకరూరు: ప్రతి ఒక్కరూ జాగ్రత్తలు పాటిస్తే రోడ్డు ప్రమాదాలు నివారించొచ్చని గుంతకల్లు ఎంవీఐ రాజాబాబు తెలిపారు. శుక్రవారం స్థానిక పోలీస్‌స్టేషన్ వద్ద జాతీయ రహదారి భద్రతా మాసోత్సవాలు (2025) నిర్వహించారు. అనంతరం ఉరవకొండ- గుంతకల్లు ప్రధాన రహదారిలో వాహనాలను తనిఖీలు చేసి, అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఎస్ఐ నాగస్వామి, పోలీసులు పాల్గొన్నారు.

శుభకార్యం



నూతన వధూవరులతో విశ్వ దంపతులు

కూడేరు: ఉరవకొండ సత్యం కళ్యాణ మంటపంలో వైఎస్సార్ సీపీ ట్రేడ్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి జల్లిపల్లి మంజునాథ్ రెడ్డి సోదరి మానస వివాహం శ్యాంసుందర్ రెడ్డితో శుక్రవారం జరిగింది. ఈ వేడుకకు వైఎస్సార్ సీపీ సమన్వయ కర్త , మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వర రెడ్డి, రాయలసీమ యూత్ జోనల్ చైర్మన్ ప్రణయ్ రెడ్డి, పంచాయతీ రాజ్ విభాగం రాష్ట్ర అధ్య క్షుడు వెన్నపూస రవీంద్రరెడ్డి, జిల్లా నేతలు ఎర్రిస్వామి రెడ్డి, వై.భీమిరెడ్డి, ఎంపీపీ నారాయణ రెడ్డి, మండల ప్రజాప్రతినిధులు, నేతలు హాజరయ్యారు.

కంది కొనుగోలు కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోండి



కంది కొనుగోళ్లను ప్రారంభిస్తున్న అధికారులు

కణేకల్లు: కంది రైతులు కొనుగోలు కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఏడీఏ లక్ష్మానాయక్ తెలిపారు. శుక్రవారం కణేకల్లు-4 రైతు సేవా కేంద్రంలో కందికొనుగోలు కేంద్రాన్ని ఏడీఏ ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ బహిరంగ మార్కెట్లో కంది ఉత్పత్తులకు ధర తక్కువగా ఉందని, రైతులు దళారులకు అమ్మి మోసపోవద్దన్నారు. ఈ క్రాప్ బుకింగ్ ఆధారంగా కొనుగోలు చేస్తామన్నారు. మండల వ్యాప్తంగా 8,965 ఎకరాల్లో కందిపంట సాగు చేసినట్లు చెప్పారు. కార్యక్రమంలో ఏఓ శ్రవణ్‌కుమార్, మాజీ సర్పంచు ఆనంద్‌రాజ్, చెరువు సంఘం అధ్యక్షుడు బీటీ రమేష్, మాజీ అధ్యక్షుడు చంద్రశేఖర్ గుప్తా పాల్గొన్నారు.

చిత్తశుద్ధితో పనిచేస్తేనే గుర్తింపు



ఆర్ఐ నాగిరెడ్డిని సన్మానిస్తున్న రెవెన్యూ సిబ్బంది

బ్రహ్మసముద్రం: వృత్తినే దైవంగా భావించి చిత్తశుద్ధితో పనిచేస్తేనే గుర్తింపు లభిస్తుందని తహసీల్దార్ సుమతి తెలిపారు. శుక్రవారం మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో ఆర్ఐ పాటిల్ నాగిరెడ్డిని సన్మానించారు. ఇటీవల గణతంత్ర వేడుకల్లో కలెక్టర్ వినోద్ కుమార్ చేతుల మీదుగా ఉత్తమ సేవలకు గాను పురస్కారం అందుకున్నారు. కార్యక్రమంలో డీటీ శ్రీనాథ్‌రెడ్డి, సర్వేయర్ సుకర్ణ, వీఆర్వోలు లక్ష్మన్న, మర్రిస్వామి, హనుమేష్, వేణుస్వామి, నాగరాజు, రామకృష్ణ, మల్లికార్జున, వీఆర్ఏలు పాల్గొన్నారు.

కుంభమేళాకు ఆర్టీసీ బస్సులు



బస్సులను జెండా ఊపి ప్రారంభిస్తున్న ఆర్టీసీ రీజనల్ చైర్మన్ పూల నాగరాజు

రాయదుర్గంటౌన్: రాయదుర్గం ఆర్టీసీ డిపో వద్ద నుంచి మహా కుంభమేళాకు రెండు బస్సులను శుక్రవారం ప్రారంభించారు. రీజనల్ చైర్మన్ పూల నాగరాజు హాజరై స్థానిక డీఎం శ్రీనివాసరావుతో కలిసి జెండా ఊపి ప్రారంభించారు. ఒక్కో బస్సులో 35 మంది చొప్పున 10 రోజుల పాటు సాగే ఈ కుంభమేళా బస్సులో ప్రయాణికులను క్షేమంగా తీసుకెళ్లి, దర్శనం చేయించుకుని రావాలని డ్రైవర్లకు సూచించారు. మరిన్ని డిపోల నుంచి కూడా కుంభమేళాకు బస్సులు నడపనున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో కార్గో డీఎంఏ నాగరాజు, గ్యారేజ్ ఇన్‌చార్జ్ శిరీష, అసిస్టెంట్ మేనేజర్ సురేంద్రబాబు, యూనియన్ నాయకులు పాల్గొన్నారు.

కుష్టు లక్షణాలపై నిర్లక్ష్యం సరికాదు

కూడేరు: చర్మంపై స్పర్శ లేని రాగి రంగు మచ్చలు, నరాల నొప్పి, కాళ్లు, చేతుల కండరాలు బలహీనపడడం వంటివి కుష్టు వ్యాధి లక్షణాలు అని వైద్యాధికారి లక్ష్మీనారాయణ తెలిపారు. శుక్రవారం ఇప్పేరులో కుష్టు వ్యాధిపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కుష్టు లక్షణాలు కనిపిస్తే అశ్రద్ధ చేయకుండా వెంటనే వైద్యులను సంప్రదించి, నిర్ధారణ చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్ రవీంద్ర, ఎంహెల్‌హెచ్‌పీ రాణి, ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

అంతులేని 'అధికార' అరాచకం

- పచ్చ కండువా కప్పుకుంటేనే సీసీ రోడ్డు
- కళ్యాణదుర్గంలో టీడీపీ నాయకుల కక్ష సాధింపు



కళ్యాణదుర్గం రూరల్: నియోజకవర్గ వ్యాప్తంగా టీడీపీ నాయకులు అధికార అరాచకాలకు పాల్పడుతున్నారు. కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టినప్ప నుంచి కక్ష సాధింపు చర్యలకు పూనుకున్నారు. కేవలం ఎన్నికల సమయంలో వైఎస్సార్ సీపీకి మద్దతు తెలిపినందుకు టీడీపీ నాయకులు ఇలా వ్యవహరిస్తున్నారు. అధికారులు కూడా టీడీపీ నాయకులకు ఒత్తాసు పలుకుతున్నారు. మండలంలోని పాలవెంకటాపురంలో గ్రామాభివృద్ధి కోసం రూ.2 కోట్లకు పైగా నిధులతో సీసీ రోడ్లు వేస్తున్నారు. కేవలం టీడీపీ నాయకులు, కార్యకర్తలు నివాసాలు మధ్య మాత్రమే రోడ్లు నిర్మిస్తున్నారు. ఇదెక్కడి న్యాయమని కాంట్రాక్టర్లను గ్రామంలోని వైఎస్సార్‌సీపీ నయాకులు, గ్రామస్తులు నిలదీయగా అధికార పార్టీ నాయకులు ఇక్కడి వరకు మాత్రమే రోడ్లు వేయాలని చెప్పారని నిర్లక్ష్యంగా సమాధానం చెప్పున్నారని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మీ ఇళ్ల వద్ద సీసీ రోడ్లు నిర్మించాలంటే టీడీపీ కండువా కప్పుకోవాల్సిందేనని తెగేసి చెప్తున్నారంటున్నారు.

వ్యవసాయ తోట ఎండిపోతోందని గిరిజనుడి ఆవేదన..



పంట ఎండుతోందని చూపుతున్న బాధిత రైతు లక్ష్మానాయక్

లక్ష్మీపురం తండాకు చెందిన లక్ష్మానాయక్‌పై విద్యుత్ అధికారులు కక్ష్య సాధిస్తున్నారు. లక్ష్మానాయక్ సాగు చేసిన మిరప తోటను విద్యుత్ సరఫరా నిలిపి వేశారు. ఇదేమని అధికారులను ప్రశ్నించగా పొంతనలేని సమాధానం చెప్తున్నారు. న్యాయం చేయాలని రూరల్ పోలీసులకు సంప్రదిస్తే పోలీసులు పట్టికోలేదని బాధితుడు లక్ష్మనాయక్ తెలిపారు. మిరప సాగు కోసం రూ.3 లక్షలకు పైగా పెట్టుబడి పెట్టామని, పంట కాలం పూర్తయ్యే వరకు విద్యుత్ సరఫరా ఇవ్వాలని అధికారులను ప్రాధేయపడినా ఫలితం లేదన్నారు. 'నీకు ఇష్టమొచ్చినట్లు చేసుకో.. విద్యుత్ సరఫరా ఇచ్చేదిలేదు' అని డీఈ గురురాజ్ విద్యుత్ వైర్ తొలగించినట్లు బాధితుడు తెలిపాడు. నాకు విద్యుత్ డీడీలు ఉన్నాయి.. ఎందుకు ఇలా చేస్తున్నారని విద్యుత్ అధికారులను బాధితుడు అడగ్గా, డీడీలు ఉంటే కోర్టులో తేల్చుకోవాలని విద్యుత్ అధికారులు చెప్తున్నారని ఆవేదన వ్యక్తం చేశాడు. వ్యవసాయ తోటకు విద్యుత్ సరఫరా లేకుంటే ఆత్మహత్యే శరణ్యమని రైతు లక్ష్మా నాయక్ ఆవేదన వ్యక్తం చేస్తున్నాడు.

ప్రైవేట్ విద్యా సంస్థల బంద్ విజయవంతం



రాయదుర్గం వినాయక సర్కిల్‌లో ధర్నా చేస్తున్న విద్యార్థి సంఘం నేతలు



మాట్లాడుతున్న విద్యార్థి సంఘాల నాయకులు

రాయదుర్గంటౌన్: ఫీజు వేధింపులతో విద్యార్థి ఆత్మహత్యకు కారణమైన నారాయణ కళాశాల విద్యాసంస్థలను సీజ్ చేయాలని ఐక్య విద్యార్థి సంఘం నేతలు డిమాండ్ చేశారు. విద్యార్థి చరణ్ కుటుంబానికి న్యాయం చేయాలని, వెంటనే నారాయణ యాజమాన్యంపై కేసు నమోదు చేయాలనే డిమాండ్లతో శుక్రవారం చేపట్టిన ప్రైవేట్, కార్పొరేట్ విద్యా సంస్థల బంద్ విజయవంతమైంది. ఎస్ఎఫ్ఐ, ఏఐఎస్ఎఫ్, ఎన్ఎస్‌యూఐ నాయకులు బంగి శివ, అంజనేయులు, అనిల్ మాట్లాడారు. ప్రైవేట్ విద్యా సంస్థల్లో ఫీజుల దోపిడీని అరికట్టాలన్నారు. స్థానిక వినాయక సర్కిల్‌లో భారీ ఎత్తున విద్యార్థులతో కలిసి ధర్నా చేశారు. పోలీసులు వచ్చి విద్యార్థి నేతలను అరెస్ట్ చేసి స్టేషన్‌కు తరలించారు.

కళ్యాణదుర్గం రూరల్: నారాయణ విద్యా సంస్థల యాజమాన్యంపై కేసులు నమోదు చేయాలని విద్యార్థి సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. శుక్రవారం పట్టణంలోని ప్రైవేట్ విద్యా సంస్థల బంద్ విజయవంతమైంది. వైఎస్సార్‌సీపీ రాష్ట్ర కార్యదర్శి షేక్షావలి, ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు హనుమంతరాయుడు మాట్లాడుతూ మంత్రి నారాయణ విద్యా సంస్థలు కాబట్టే ఇంతవరకూ కళాశాల యాజ్యమాన్యంపై కేసు నమోదు చేయాలని మండిపడ్డారు.

ఉరవకొండ: నారాయణను మంత్రి పదవి నుంచి తొలగించాలని ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి హరూన్ రషీద్ డిమాండ్ చేశారు. శుక్రవారం జిల్లా వ్యాప్త విద్యాసంస్థల బంద్‌లో భాగంగా నియోజకవర్గ వ్యాప్తంగా బంద్ విజయవంతమైంది. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు పాల్గొన్నారు.

సరస్వతి విగ్రహ ప్రతిష్ట

బొమ్మనహళ్: స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 2003-04 బ్యాచ్ పదోతరగతి విద్యార్థులు రూ.6లక్షలు వెచ్చించి ప్రార్థన మందిరం నిర్మించారు. అందులో జైపూర్ నుంచి తెప్పించిన పాలరాతి సరస్వతి విగ్రహాన్ని శుక్రవారం ప్రతిష్ఠించారు. వేదపండితులు మదన్‌మోహన్‌శాస్త్రి వేద మంత్రోచ్ఛరణల మధ్య విగ్రహాన్ని ప్రతిష్ఠించారు. హెచ్ఎం వెంకటప్రసాద్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ఎంఈఓలు మల్లారెడ్డి, హరికృష్ణ, పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు. ఆదివారం పూర్వ విద్యార్థుల సమ్మేళనం నిర్వహించనున్నారు. అనంతరం నాటి గురువులకు సన్మానం ఉంటుందని పూర్వ విద్యార్థులు తెలిపారు.

మైనర్లు వాహనాలు నడిపితే శిక్షార్హులు



అవగాహన ర్యాలీ నిర్వహిస్తున్న ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు

రాయదుర్గంటౌన్: 18 ఏళ్లలోపు వారు వాహనాలు నడిపితే చట్టరీత్యా శిక్షార్హులని మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్ విశ్వనాథరెడ్డి హెచ్చరించారు. శుక్రవారం స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జాతీయ రహదారి భద్రతా మాసోత్సవాలను పురస్కరించుకొని విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించా రు. పట్టణంలో అంతకుముందు కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో విద్యార్థులు రహదారి భద్రతా మాసోత్సవాలపై ర్యాలీ నిర్వహించారు.కళాశాల ప్రిన్సిపాల్ విజయలక్ష్మీ, అధ్యాపకులు పాల్గొన్నారు.

నూతన క్యాషియర్‌గా ఈశ్వర్

బ్రహ్మసముద్రం: వేపులపర్తిలోని యూనియన్ బ్యాంకు నూతన క్యాషియర్‌గా పి.ఈశ్వర్ శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. యూనియన్ బ్యాంక్ సిబ్బంది శుభాకాంక్షలు తెలియజేశారు.

కన్యకాపరమేశ్వరి ఆత్మార్పణ దినం



వాసవీమాత మూలవిరాట్



కన్యకాపరమేశ్వరి ఆలయంలో హోమాలు, పూజలో పాల్గొన్న భక్తులు

రాయదుర్గంటౌన్: పట్టణంలోని కోటలో వెలసిన కన్యకాపరమేశ్వరి ఆలయంలో అమ్మవారి ఆత్మార్పణ దినోత్సవాన్ని ఆర్యవైశ్య సంఘం, ఆలయ కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించారు. ఆలయంలో అమ్మవారికి సుప్రభాతసేవ, గణపతి పూజ, క్షీరాభిషేకం, కుంకుమార్చన, మహా మంగళహారతి జరిగింది. అనంతరం ఆర్యవైశ్య సంఘం మహిళలతో అమ్మవారి కలశాలతో వినాయక సర్కిల్ వరకు ఊరేగింపు జరిగింది. అనంతరం హోమాలు జరిగాయి.

ఫీజు పోరు జయప్రదం చేయండి

- నియోజకవర్గ సమన్వయకర్త విశ్వ



వైఎస్సార్‌సీపీ ఫీజుపోరు పోస్టర్లను విడుదల చేస్తున్న మాజీ ఎమ్మెల్యే విశ్వ, పార్టీ నేతలు

ఉరవకొండ: వైఎస్సార్‌సీపీ ఆధ్వర్యంలో ఫిబ్రవరి 5న జరగనున్న వైఎస్సార్‌సీపీ ఫీజుపోరు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మాజీ ఎమ్మెల్యే, పార్టీ నియోజకవర్గ సమన్వయకర్త వై.విశ్వేశ్వరరెడ్డి పిలుపునిచ్చారు. శుక్రవారం స్థానిక పార్టీ కార్యాలయంలో నియోజకవర్గ నాయకులతో కలిసి ఫీజుపోరు పోస్టర్లు విడుదల చేశారు. విశ్వేశ్వరరెడ్డి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఫీజురీయింబర్స్‌మెంట్ పథకాన్ని అటకెక్కించడంతో విద్యార్థుల చదువుకు ఆటంకం ఏర్పడిందన్నారు. నాలుగు దఫాలుగా బకాయిపడిన ఫీజు రీయింబర్స్‌మెంట్, వసతి దీవెన కింద ఇవ్వాల్సిన రూ.3,900 కోట్లు తక్షణమే విడుదల చేయాలన్నారు. ఫీజు రీయింబర్స్‌మెంట్ నిధులు విడుదల చేయకపోవడంతో యాజమాన్యాలు విద్యార్థులకు సర్టిఫికెట్లు ఇవ్వకుండా ఇబ్బందులు పెడుతున్నాయన్నారు. బకాయి పడిన ఫీజులను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ ఈనెల 5న కలెక్టరేట్ వరకు ర్యాలీ చేయనున్నట్లు తెలిపారు. ర్యాలీలో నియోజకవర్గ వ్యాప్తంగా పార్టీ శ్రేణులు, విద్యార్థుల తల్లిదండ్రులు పెద్దఎత్తున తరలివచ్చి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో కూడేరు, ఉరవకొండ ఎంపీపీలు నారాయణరెడ్డి, నరసింహులు, జిల్లా ఉపాధ్యక్షుడు శివలింగప్ప, ప్రధాన కార్యదర్శి అశోక్, అధికార ప్రతినిధి వీరన్న, కార్యదర్శి జగదీష్, ఉరవకొండ నాయకులు బసవరాజు, ఆసీఫ్ తదితరులు పాల్గొన్నారు.

అనుబంధ కమిటీలు సమర్థవంతంగా పనిచేయాలి

- ఉరవకొండ సమన్వయకర్త విశ్వ



పార్టీ అనుబంధ సంఘాల నియోజకవర్గ అధ్యక్షులతో మాజీ ఎమ్మెల్యే విశ్వ

ఉరవకొండ: నియోజకవర్గానికి చెందిన పార్టీ ముఖ్య నాయకులకు 25 అనుబంధ సంఘాల్లో స్థానం కల్పించామని, వీరంతా పార్టీ బలోపేతానికి సమర్థవంతంగా పనిచేయాలని మాజీ ఎమ్మెల్యే, పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ వై.విశ్వేశ్వరరెడ్డి పిలుపునిచ్చారు. శుక్రవారం స్థానిక వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో ఇటీవల మాజీ ముఖ్యమంత్రి, పార్టీ అధినేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ద్వారా ఎంపికైన అనుబంధ సంఘాల అధ్యక్షులను సన్మానించారు. మాజీ ఎమ్మెల్యే విశ్వ మాట్లాడుతూ పార్టీ బలోపేతానికి అనుబంధ సంఘాలు కష్టపడి పని చేయాలన్నారు. ప్రభుత్వ వ్యతిరేక కార్యకాలాపాలపై సమర్థవంతంగా పనిచేయాలన్నారు. పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి అశోక్, అధికార ప్రతినిధి వీరన్న, ఉపాధ్యక్షుడు శివలింగప్ప, జిల్లా కార్యదర్శి నారాయణ రెడ్డి, వలంటీర్ల విభాగం అధ్యక్షులు ధనంజయ, లీగల్ సెల్ అధ్యక్షులు తలారి శ్రీనివాసులు, రైతు విభాగం మేకల సిద్ధు, చేనేత విభాగం సాధు కుళ్లాయిస్వామి, దివ్యాంగులు, కార్మిక, మైనార్టీ, ఎస్టీ విభాగాల అధ్యక్షులు వడ్డే ఆంజనేయులు, వడ్డే గంగాధర్, జీఎంఎస్ మీరం బాషా, సుదర్శన్ నాయక్, డాక్టర్ విభాగం బాపిరెడ్డి, పంచాయతీరాజ్, వలంటీర్ల, యువజన విభాగం, బీసీ, ఎస్సీ విభాగాల అధ్యక్షులు రంగారెడ్డి, తేజ, బసన్నగౌడ్, డిష్ సురేష్, అక్కులన్న, బూత్ కమిటీలు, విద్యార్థి విభాగం ఈశ్వర్, నవీన్ రెడ్డిని మాజీ ఎమ్మెల్యే విశ్వ సత్కరించారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

రాజకీయ కక్ష సాధింపులు తగవు

- వైఎస్సార్‌సీపీ రాష్ట్ర నాయకుడు వై.భీమిరెడ్డి

వజ్రకరూరు: మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి కుటుంబంపై కూటమి ప్రభుత్వం కక్ష సాధింపులు తగవని ఎమ్మెల్సీ వై.శివరామిరెడ్డి తనయుడు, ఖోఖోఅసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు వై.భీమిరెడ్డి అన్నారు. ఈమేరకు శుక్రవారం వై.భీమిరెడ్డి ఓ ప్రకటన విడుదల చేశారు. కూటమి ప్రభుత్వం ఏర్పాటైన తర్వాత కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతోందన్నారు. ఎన్నికల సమయంలో ఊకదంపుడు ఉపన్యాసాలు ఇచ్చారని, గద్దెనెక్కిన తర్వాత అందుకు భిన్నంగా వ్యవహరిస్తున్నారని ధ్వజమెత్తారు. 2014లోనూ టీడీపీ ప్రభుత్వం పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి కుటుంబంపై లేనిపోని అసత్య ప్రచారాలు చేసి, రాజకీయంగా బలపడకుండా ఉండడానికి ప్రయత్నాలు చేసిందన్నారు. అవన్నీ విఫలంకావడంతో తిరిగి మళ్లీ అధికారంలోకొచ్చిన తర్వాత అసత్య ప్రచారాలు చేస్తూ వారి కుటుంబ వ్యక్తిత్వ హననానికి పాల్పడుతున్నట్లు తెలిపారు. తమ ఆస్తులు, భూముల కొనుగోలు విషయంలో విచారణ జరిపించాలని స్వయంగా పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, మిథున్‌రెడ్డి తెలియజేస్తున్నా, వాటిని పక్కన పెట్టి కూటమి ప్రభుత్వం రాజకీయ కక్ష సాధింపునకు పాల్పడుతోందన్నారు. ఇది ఇలాగే కొనసాగితే చూస్తు ఊరుకోబోమని, ప్రజాస్వామ్యబద్ధంగా తగిన రీతిలో ప్రతిఘటించి, బుద్ధి చెప్తామని హెచ్చరించారు.

చట్టాలపై అవగాహన అవసరం



పౌరహక్కుల దినోత్సవం నిర్వహిస్తున్న తహసీల్దార్ షర్మిళ, ఎస్ఐ శివ

బొమ్మనహళ్: చట్టాలను దుర్వినియోగం చేయొద్దని, వాటిపై అవగాహన పెంచుకోవాలని తహసీల్దార్ షర్మిళ, ఎస్ఐ శివ పేర్కొన్నారు. శుక్రవారం శీర్పి గ్రామంలోని ఎస్సీ కాలనీలో పౌర హక్కుల దినోత్సవాన్ని నిర్వహించారు. సబ్ డివిజన్ మోనిటరింగ్ కమిటీ సభ్యులు మోహన్, వీఆర్ఓ ఈశ్వర్‌రెడ్డి పాల్గొన్నారు.

హక్కులపై అవగాహన అవసరం

కూడేరు: ఎస్సీలు హక్కులు , చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని డీటీ సూర్యప్రతాప్ సూచించారు. శుక్రవారం కూడేరులోని ఎస్సీకాలనీలో సివిల్ రైట్స్‌డే కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో సర్పంచ్ లలితమ్మ, ఏఎస్ఐ రామానాయుడు, బాయ్స్ హాస్టల్ వార్డెన్ గురు ప్రసాద్ పాల్గొన్నారు.

సంక్షిప్త సమాచారం

సబ్సిడీ రుణాలకు దరఖాస్తుల ఆహ్వానం

రాయదుర్గంటౌన్: పురపాలక సంఘం సచివాలయాల పరిధిలో బీసీ, ఈబీసీ, కమ్మ, రెడ్డి, ఆర్యవైశ్య, బ్రాహ్మణ కార్పొరేషన్లు అందించే సబ్సిడీ రుణాలకు దరఖాస్తు చేసుకోవాలని మున్సిపల్ కమిషనర్ దివాకర్‌రెడ్డి తెలిపారు. ఆయన రుణ యూనిట్లను శుక్రవారం ఓ ప్రకటనలో తెలియజేశారు. 66 యూనిట్లు మంజూరు కాగా, బీసీ కార్పొరేషన్ కింద 48 యూనిట్లు, జనరల్ మెడికల్ షాపుకు 1, ఈబీసీ కార్పొరేషన్ కింద 4 యూనిట్లు, జనరల్ మెడికల్ షాపుకు 1, కమ్మ కార్పొరేషన్ కింద 2 యూనిట్లు, జనరిక్ మెడికల్ షాపుకు 1, కాపు కార్పొరేషన్ కింద 8, రెడ్డి కార్పొరేషన్ కింద 2, ఆర్యవైశ్య కార్పొరేషన్ కింద 2, బ్రాహ్మణ కార్పొరేషన్ కింద 1 మంజూరయినట్లు తెలిపారు. వార్డు సచివాలయాల్లో డిజిటల్ అసిస్టెంట్ల ద్వారా వెబ్‌సైట్‌లో ఈనెల 7 వరకు దరఖాస్తు చేసుకోవచ్చన్నారు.

కూడేరు: 2024-25 ఆర్థిక సంవత్సరానికి గాను బీసీ కార్పొరేషన్ ద్వారా అందించే రుణాలు కోసం మండల ప్రజలు ఈనెల 7లోపు దరఖాస్తు చేసుకోవాలని ఎంపీడీఓ కుళ్లాయిస్వామి శుక్రవారం తెలిపారు. బీసీలకు మొత్తం 29 యూనిట్లు ఉన్నాయన్నారు. జల్లిపల్లి ఏపీజీబీ పరిధిలో 8 , కూడేరు ఏపీజీబీ పరిధిలో 5, పెనకచెర్ల కెనరా బ్యాంకు పరిధిలో 4, కూడేరు స్టేట్ బ్యాంక్ పరిధిలో 12 యూనిట్లున్నాయన్నారు. ఈబీసీకి నాలుగు ఉన్నా యన్నారు. కాపు(బలిజ) లకు 9 యూనిట్లు ఉన్నాయని, జల్లిపల్లి బ్యాంక్‌లో 1 కూడేరు బ్యాంకులో 3, పెనకచెర్లలో బ్యాంకులో 2, కూడేరు స్టేట్ బ్యాంకులో 3 యూనిట్లు ఉన్నట్లు తెలిపారు.

ప్రతి ఒక్కరూ పౌర హక్కులను తెలుసుకోవాలి

గుమ్మఘట్ట: ప్రతి ఒక్కరూ విధిగా పౌరహక్కులపై తెలుసుకోవాలని తహసీల్దార్ శ్రీనివాసులు, ఎస్ఐ ఈశ్వరయ్య తెలిపారు. మండలంలోని కలుగోడు ఆర్టీటీ పాఠశాలలో పౌరహక్కులు, బాధ్యతలపై ప్రజలకు అవగాహన కల్పించారు.ఈఓఆర్డీ జయరాములు, ఆర్ఐ రామాంజనేయులు పాల్గొన్నారు.

'చలో హైదరాబాద్' విజయవంతం చేద్దాం

శెట్టూరు: ఈ నెల 7న హైదరాబాద్‌లో జరిగే ' వేల గొంతులు - లక్ష డప్పులు మహాప్రదర్శన'కు దళితులు తరలిరావాలని ఉమ్మడి జిల్లా ఎమ్మార్పీఎస్ ఉపాధ్యక్షుడు టైలర్ వన్నూరు స్వామి కోరారు. శుక్రవారం మండల కేంద్రంలో పోస్టర్లు విడుదల చేశారు.

కర్ణాటక మద్యం పట్టివేత

కళ్యాణదుర్గం రూరల్: కర్ణాటక నుంచి అక్రమంగా తెస్తున్న మద్యాన్ని పట్టణ పోలీసులు ఆర్టీసీ బస్టాండ్ వద్ద శుక్రవారం పట్టుకున్నారు. ఎర్రమ్మ అనే మహిళ ఉంచి 100 ప్యాకెట్ల మద్యన్ని స్వాధీనం చేసుకొని, ఆమెపై కేసు నమోదు చేసినట్లు పట్టణ పోలీసులు తెలిపారు. అదేవిధంగా పట్టణంలోని సిద్ధప్ప వంక కాలనీలో మట్కా నిర్వాహకుడు నాగరాజును పట్టుకున్నారు. అతని నుంచి రూ.8,300 స్వాధీనం చేసుకుని, కేసు నమోదు చేశారు.

డ్రైవర్ కుటుంబానికి రూ.20 లక్షల ఎక్స్‌గ్రేషియా చెల్లించాలి

రాయదుర్గంటౌన్: డి.హీరేహాళ్ మండలం సోమలాపురం రైల్వేస్టేషన్ వద్ద జరిగిన దుర్ఘటనలో ప్రాణాలు కోల్పోయిన టిప్పర్ డ్రైవర్ మహమ్మద్ సైపుల్లా కుటుంబానికి రూ.20 లక్షల ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు మల్లికార్జున శుక్రవారం డిమాండ్ చేశారు. కాంట్రాక్టర్లు తక్షణమే ఘటనపై స్పందించి బాధిత కుటుంబాన్ని ఆదుకోవాలన్నారు.

ఇత్తడి వస్తువుల వితరణ

ఉరవకొండ: బూదగవిలోని సూర్యనారాయణస్వామి ఆలయానికి భక్తులు ఇత్తడి వస్తువులను శుక్రవారం అందించారు. సూర్య భగవానుడి మూలవిరాట్‌తో శివలింగానికి అభిషేకాలు చేయడానికి రెండు ఇత్తడి బక్కెట్లు, 2 బిందెలు, క్షీరాభిషేకం పాత్రలు అందించారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు చిరంజీవి, సుధాకర్, మహేంద్రగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

ముగిసిన ఉచిత పశు ఆరోగ్య శిబిరాలు

కూడేరు: పశు ఆరోగ్య శిబిరాలు ముద్దలాపురంలో శుక్రవారం ముగించారు. పశువైద్యాధికారి శ్రీనివాసులు, సర్పంచ్ ధనుంజయ, ఎంఎస్‌డీ కంపెనీ ప్రతినిధి నారాయణ స్వామి, ఎల్ఎస్ఏ భాగ్యలక్ష్మీ, ఏహెచ్ఏల రఘువర్ధన్, దామోదర్, భవాని, యశోద, గోపాల మిత్ర తిరుపాల్ పాల్గొన్నారు.

సైన్స్ పరికరాలు వితరణ

రాయదుర్గంటౌన్: పట్టణంలోని జెడ్పీ బాలికోన్నత పాఠశాలకు తనవంతు చేయూతగా రిటైర్డ్ ఎయిర్‌ఫోర్స్ ల్యాబ్ టెక్నీషియన్, ఎస్‌బీఐ రిటైర్డ్ క్యాషియర్ కాంబ్లి తిప్పేస్వామి రూ.75 విలువ చేసే సైన్స్ పరికరాలు అందించారు. శుక్రవారం మైక్రోస్కోప్ తోపాటు మరికొన్ని సైన్స్ పరికరాలను పాఠశాల హెచ్ఎం జయప్రదకు అందజేశారు.

రోగులకు పండ్లు, బ్రెడ్లు పంపిణీ

వజ్రకరూరు: మండల కేంద్రంలో శుక్రవారం మాలమహానాడు ఆధ్వర్యంలో ప్రజా గాయకుడు గద్దర్ జయంతి వేడుకలు నిర్వహించారు. ప్రభుత్వ ఆస్పత్రిలో రోగులకు బ్రెడ్లు, పండ్లు పంపిణీ చేశారు. మాల మహానాడురాష్ట్ర ఉపాధ్యక్షుడు మొలకబాల రామాంజనేయులు మాట్లాడుతూ ప్రముఖ గాయకుడు గద్దర్ పేదల అభ్యున్నతికి కృషి చేశారన్నారు. వైద్యాధికారి సర్దార్‌వలి, ఎంపీహెచ్ఈఓ గురుప్రసాద్, ఎస్సీసెల్ నాయకుడు రవీంద్ర, వైద్యసిబ్బంది పాల్గొన్నారు.

పరిసరాల పరిశుభ్రతతో ఆరోగ్యం

రాయదుర్గంటౌన్: ప్రతి ఒక్కరూ పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని మలేరియా సబ్ యూనిట్ అధికారి నాగేంద్రప్రసాద్, యూపీహెచ్‌సీ వైద్యుడు అజార్‌ఖాన్ పిలుపునిచ్చారు. పట్టణంలోని 1వ సచివాలయం పరిధిలోని పార్వతీనగర్‌లో స్వచ్ఛ రాయదుర్గం-స్వస్థ రాయదుర్గంలో భాగంగా వ్యక్తిగత, పరిసరాల శుభ్రత, ఫ్రైడే డ్రైడేలపై కాలనీవాసులకు అవగాహన కల్పించారు. ఆరోగ్య విద్య బోధకుడు లక్ష్మీనారాయణ, సచివాలయ హెల్త్ సెక్రటరీలు పాల్గొన్నారు.

రీసర్వేలో పొరపాట్లకు తావివ్వొద్దు

కూడేరు: భూ రీసర్వేతో భూసమ్యలకు శాశ్వత పరిష్కారం లభించాలి.. ఎక్కడా పొరపాట్లకు తావివ్వొద్దని డివిజన్ డిప్యూటీ సర్వే ఇన్‌స్పెక్టర్ (డీఐఓఎస్) అంజప్ప సూచించారు. జయపురంలో కొనసాగుతున్న భూరీసర్వేని శుక్రవారం డీఐఓఎస్ అంజనప్ప తనిఖీ చేశారు. ఎన్ని బృందాలు సర్వే చేస్తున్నారు. రోజుకు ఎన్ని ఎకరాల వరకు సర్వే చేస్తున్నారని సిబ్బందితో ఆరా తీశారు. కార్యక్రమంలో రీసర్వే డీటీ ప్రసాద్, సర్వేయర్ అయేషా సిద్దికీ, వీఆర్వోలు, గ్రామ సర్వేయర్లు పాల్గొన్నారు.

విజయ్‌కుమార్ సేవలు మరువలేనివి

కంబదూరు: విజయ్‌కుమార్ సేవలు మరువలేనివని వైఎస్సార్ సీపీ బీసీ విభాగం జిల్లా ప్రధాన కార్యదర్శి గోవింద్, జేవీవీకే కన్వీనర్ చిత్తప్ప, వినియోదారుల సంఘం జిల్లా నాయకుడు చల్లా కిశోర్, గిరిజన ఉపాధ్యాయ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి రవీంద్రనాథ్, ఇన్ఫినిటీ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ బద్దేనాయక్, హెచ్ఎం పరమేశ్వరప్ప అన్నారు. మండలంలోని ములకనూరు జెడ్పీహెచ్ఎస్ ఉపాధ్యాయుడు విజయ్‌కుమార్ శుక్రవారం ఉద్యోగ విరమణ చేశారు. విజయ్‌కుమార్ దంపతులను ప్రజాప్రతినిధులు, నాయకులు, ఉపాధ్యాయులు సన్మానించారు.

సమాజంలో గురువు పాత్ర కీలకం

గుమ్మఘట్ట: సమాజంలో గురువు పాత్ర కీలకమని ఎంఈఓ నాగమణి, కాంప్లెక్స్ హెచ్ఎం యోగేంద్రనాథ్, ఉన్నత పాఠశాల హెచ్ఎం సుబ్రమణ్యం తెలిపారు. శుక్రవారం మండలంలోని గోనబావి గ్రామంలో ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు నర్సిరెడ్డి ఉద్యోగ విరమణ కావడంతో తోటి ఉపాధ్యాయులు ఆయన్ను సన్మానించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు అరుణ, శశికళ, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

వెంకటాద్రిపల్లి హెచ్ఎంకు సన్మానం

బొమ్మనహళ్: మండలంలోని వెంకటాద్రిపల్లి ఉన్నత పాఠశాల హెచ్ఎం బాలాజీని శుక్రవారం సన్మానించారు. పాఠశాలలో ఇన్‌చార్జ్ హెచ్ఎం సుధాకర్ అధ్యక్షతన నిర్వహించిన సన్మాన కార్యక్రమానికి ఎంఈఓలు మల్లారెడ్డి, హరికృష్ణ, తహసీల్దార్ షర్మిళ, ఎంపీడీఓ లక్ష్మీనారాయణ హాజరయ్యారు. హెచ్ఎం బాలాజీ, మాధవీలత దంపతులను సన్మానించి, మెమెంటోలు అందించారు. కార్యక్రమంలో రాయదుర్గం ఎంఈఓ-2 రమేష్, రిటైర్డ్ ఉపాధ్యాయులు రామకోటేశ్వరావు, శ్రీరాములు, హెచ్ఎంలు , గ్రామపెద్దలు, వెంకటాద్రిపల్లి పాఠశాల బృందం పాల్గొన్నారు.